VISALAANDHRA, VIJAYAWADA-4, Phone 376

Regd No. H-203

విశాలాంధ్ర

20/868

సంపుటి 14 సంచిక 267] విజయవాడ • 14-12-1964 సోమవారం [4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

	వీశెంటు ద్వారా	బోజ్జు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు నెలలు	15: 50	17 00
మూడు నెలలు	7 75	8 50
ఒక నెల	2: 65	2 90

రిపబ్లికన్ పార్టీ సత్యాగ్రహం

నాగపూర్, డిసెంబర్ 13

దేశం మొత్తం మీద తమపార్టీవాడు మొత్తం మూడు లక్షలమంది సత్యాగ్రహం చేయడానికి సిద్ధంగావున్నారని, 80 వేల మంది యిప్పటికే సత్యాగ్రహం చేశారని రిపబ్లికన్‌పార్టీ నాయకుడు లోకసభ సభ్యుడు దాదాసాహెబ్ గైక్వాడ్ చెప్పాడు.

కష్టజీవుల కమ్యూనిస్టుపార్టీ

అజయ్‌నగర్‌లో ఉత్సాహపూరిత వాతావరణంలో మహాసభ ప్రారంభం

కార్మిక, కర్షక అమరవీరుల పేర్లతో 11 ద్వారాలు

అజయ్‌నగర్ (బొంబాయి) డిసెంబరు 13

చరిత్రాత్మకమైన భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ నేడిక్కడ మహోత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. దేశం నలుమూలలనుంచి వచ్చిన వందలాది కార్మిక, కర్షక, మధ్యతరగతి, మేధావివర్గ ప్రతినిధులతోను, దేశ దేశాల నుంచి అరుదెంచిన సోదరపార్టీల సౌహార్ద ప్రతినిధులతోను అజయ్‌నగర్‌లోని మహాసభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

అజయ్‌నగర్ అంతా అరుణ పతాకాంతో వెలుగులను విరజిమ్ముతున్నది. కార్మిక పోరాటాలలో కాకలు తీరిన యోధులు, ప్రతీ ద్యమాలలో తలలు నెరసిన కార్య కర్తలు, నవతరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యువజనులు మహాసభ ప్రతినిధులలో వున్నారు.

విరోచిత సంప్రదాయాలను నెలకొల్పుకొన్న బొంబాయి కార్మిక వర్గం వివిధ శ్రేణులకు చెందిన మధ్యతరగతి ప్రజానీకం బొంబాయిలోని పురందర్‌దే స్టేడియంలో భారత కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ జరుగుతూంది.

దేశం నలుమూలల నుంచి పార్టీ మహాసభకు ప్రతినిధులు, పరిశీలకులు చేరుకున్నారు.

మహాసభ జరిగే స్థలానికి భారత కమ్యూనిస్టుపార్టీ మూడో ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య పేరుపై 'అజయకుమార్ ఘోష్ నగర్' అని నామకరణం చేశారు.

మహాసభ ప్రారంభానికి ముందు వేలాది ప్రజల సమక్షంలో అరుణపతాక ఆవిష్కరణోత్సవం కనుల పండుగగా జరిగింది.

[మహాసభకు సంబంధించిన వివరాలు 'విశాలాంధ్ర' అచ్చు అయ్యేసరికి యింకా అందుతూనే వున్నాయి. - సం]

మహాసభ సన్నాహాలు

భారత కార్మికోద్యమానికి పురిటిగడ్డయిన బొంబాయి మహానగరం భారత కమ్యూనిస్టు పార్టీ 7 వ కాంగ్రెసుకు ఆతిథ్యం యిచ్చేటందుకు సర్వ సన్నాహాలు పూర్తి చేసింది.

మహాసభ జరిగేస్థలంలో వందలాది వలంటీర్లు విశ్రాంతి కృషి జరిపి సుందరమైన పెండాల్ నిర్మించారు. ఆహ్వానసంఘం కార్యాలయంలో నిరంతరం ఒత్తిడిగా వుంది.

ఖాకీ యూనిఫారాలు ధరించిన 150 మంది వలంటీర్లు మహాసభ ప్రతినిధులకు సేవలు చేస్తున్నారు.

మహాసభ జరిగే స్థలంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలో భారత కమ్యూనిస్టుపార్టీ గత 43 సంవత్సరాలుగా చేసిన పోరాటాలు, త్యాగాలు, సాధించిన విజయాలు, ఎదుర్కొన్న నిర్బంధాలు, ప్రచురించిన సాహిత్యం మొదలైన వాటిని తెలియజేసే ఫోటోలు, చిత్రపటాలు, పుస్తకాలు, పత్రికలు ప్రదర్శనకు వుంచారు.

అజయ్ ఘోష్

సన్నాహాలకు తమ వంతు శక్తికొలాన్ని యిస్తూ యీ మహాసభకోసం ఆహ్వానసంఘంవారు 40 వేల రూపాయల విరాళాలు వసూలు చేశారు.

అజయ్‌ఘోష్ నగర్

పురందర్ స్టేడియం ఆవరణలో మహాసభ పెండాల్ నిర్మాణమైంది. మహాసభ జరిగే దిక్కుదే ఈ పెండాల్‌కు అజయ్ ఘోష్‌నగర్ అని నామకరణం చేశారు. ప్రధాన ముద్వారానికి అమరజీవి వరలక్ష్మి జాదవ్ పేరు పెట్టారు. ఈయన ఒక తోలి కార్మికుడు. 1928 లో జరిగిన జనరల్ సమ్మెలో పోరీసు కాల్పులకు బలైన కార్మిక యోధుడు.

1956 లో గోవా సత్యాగ్రహోద్యమంలో పోర్చుగీసు సామ్రాజ్యవాదుల తుపాకీ గుళ్లకు బలైన కామ్రేడ్ కర్నల్ సింగ్, మహారాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు వి. డి. చితాలే, తమిళనాడు పార్టీ నాయకుడు, ప్రముఖ రచయిత శ్రీ పి. జీవానందం, కేరళ పార్టీ విగ్రహ కృష్ణపిళ్లై, ప్రముఖ రైతు నాయకుడు బంకిం ముఖర్జీ, బొంబాయి కార్మికనాయకుడు ఆర్. కె. భోస్లే, నుబేర్ పాడె అంతర్జాతీయకీ ర్తిపతిష్ఠలు నాలించిన ప్రముఖ మార్క్సిస్టు తత్వవేత్త మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్ పేర్లతో మరో పది ద్వారాలు నిర్మించారు.

బొంబాయి ప్రజల ఆప్యాయత

గత వారాంతంవరకు బొంబాయినగరంలో విస్తృత ప్రచారం జరుగుతూవుంది ఒక లక్ష కరపత్రాల పంపిణీ జరిగింది. గోడల పోస్టర్లు అంటింపబడ్డవి. మహాసభ పరిసరాల్లో ఎటుచూచినా పెద్దపెద్ద ఎర్రజండాలు, మహాసభ కార్యక్రమాల్ని తెలియజేస్తూ, ప్రేక్షకులకూ, ప్రతినిధులకూ స్వాగతం చెప్పే బ్యానర్లు కన్పిస్తున్నవి.

మహాసభ ప్రచారంకోసం, నిధి సేకరణ కార్మిక పేటల్లోనూ, పీది సెూగల్లోనూ రోజూ అనేక మీటింగులు జరుగుతున్నవి. వాటిలో కొన్ని బస్సు మోదలు ఎనిమిదేసి వేలమంది ప్రజలు పాల్గొన్న పబలుసాడా వున్నాయంటే యీ ప్రచార కార్యక్రమం ఎంత భారీ ఎత్తున ఆర్భనై జు చేయబడిందో అర్థమౌతుంది.

దీనంతటినిబట్టి డిసెంబర్ 20 న జరిగే బహిరంగసభ బొంబాయి నగర చరిత్రలోనే అపూర్వమయినదిగా వుండ బోతున్నదనేది స్పష్టం. ఈ మహాసభ కమ్యూనిస్టుపార్టీపట్ల మహారాష్ట్ర ప్రజల అపార ఆదరాభిమానాలను వ్యక్తం చేయగలదు.

భారతకమ్యూనిస్టుపార్టీ యిటీవల దళితీ నిర్వహించిన శ్రామిక ప్రజాపోరాటాల ద్వారా పార్టీ పుష్కలం లోనికి ఆకర్షణీయమైన యువతరంలో బాటు, వివిధ కార్మిక ప్రజావృత్తి మాల్లో కార్యకర్తలు దీరిన వలువురు నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో ప్రతినిధులుగా యీ మహాసభలో పాల్గొంటున్నారు.

వివిధ రాష్ట్రాలలోనూ, యావద్భారతదేశంలోనూ పార్టీ సభ్యత్వంలో తమదే మెజారిటీ అంటూ అదేనినగా ప్రచారం చేసుకుంటున్న పోటీపార్టీవారి వాదనలనూ, వారు తమంతట తాముగా కల్పించుకుంటున్న భ్రమలనూ యీ మహాసభ పటాపంచలు చేసి తీరుతుంది.

జాతీయసమితి సమావేశం

గత మూడు రోజులుగా ఇక్కడ సమావేశమవుతున్న కమ్యూనిస్టు పార్టీజాతీయసమితి దేశంలోని వర్తమాన రాజకీయ పరిస్థితి పైన అంతర్జాతీయ కమ్యూనిస్టుఉద్యమంలోనిసిద్ధాంత విభేదాలపైన రెండు తీర్మానాలను ఆమోదించింది. ఆ మహాసభలో దర్శకు వస్తాయని పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ రమేష్‌చంద్ర పత్రికా విలేకరులకు నేడు చెప్పాడు.



దిల్లీ మహాయాత్రలో పాల్గొన్న 2 లక్షల మంది ప్రజానీకం: పార్లమెంటు భవనం సమీపంలో శ్రీ ఢాంగే ప్రసంగం-వింటున్న దృశ్యం (1963 సెప్టెంబరు)

సింహళ ఎన్నికల్లో అతివాద ఐక్యసంఘటన అవకాశాలు

కొలంబో, డిసెంబరు 13

ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే నాయకత్వాన శ్రీలంకా ప్రీడం పార్టీ, లంకాసమసమాజ పార్టీ, కమ్యూనిస్టుపార్టీలతో అతివాద ఐక్యసంఘటన యేర్పడే సూచనలు బలంగా కనవస్తున్నవి. ఈ మూడు పార్టీలమధ్య ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక రూపొందక పోయినా, ఎన్నికల సర్దుబాటులాంటి ఒప్పందమైనా విధిగా జరిగి తీరుతుందనే యిక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఆయితే, ప్రతిపక్షమంటూ చెప్పుకుంటూ, యిటీవల ప్రభుత్వం రాజీనామాకు కారణభూతమైన పార్టీలమధ్య అలాంటి పళ్ళకతు ఆస్కారమేదీ కానరాదు.

యునైటెడ్ నేషనల్ పార్టీ, ఎస్.ఎస్. దిసిల్వాకు (మొన్నటి ఓటింగ్ సందర్భంలో ప్రభుత్వపక్షం నుండి విడిపోయి ప్రతిపక్షంలో చేరిన మంత్రి ఈయన తన సొంత పార్టీపెట్టుకునే ప్రయత్నంలో వున్నాడు.) కొన్ని స్థానాలు విడవచ్చు. అయితే వాటికి పిలిప్ గుణవర్దనే, రాజరత్నేలగ్రూపులతోఎలాంటి వర్జుతాలు అవకాశమూకన్పట్టదు అయితే మితవాద వర్గాలన్నీ ఏదోరూపంలోకూడబలుక్కుని, అతివాద పార్టీల ఓట్లు చీల్చేటందుకు యీ గ్రూపుల ప్రతినిధులను గణనీయమైన సంఖ్యలో విలవవచ్చు.

శ్రీ లంకాప్రీడంపార్టీ వార్షిక మహాసభ జరుగుతూవుంది. ఈ మహాసభ అతిముఖ్యమైన నిర్ణయాలు చేయనున్నది.

అభివృద్ధి నిరోధకవర్గాలుచేసే కవ్వింపులకు లోను కావద్దనీ, వారి వలలో చిక్కుకోరాదనీ, శ్రీమతి సిరిమావో దేశ ప్రజలనూ, అతివాద, అత్యుదయ ఎజెండా మద్దతుంది యీవారమే ఒక విజ్ఞప్తి ప్రకటించారు.

మార్చి 24 వ జరుగనున్న సాధారణ ఎన్నికలకు అన్నిపార్టీలు అప్పుడే సన్నాహాలు ప్రారంభించాయి.

1965 మార్చి 1 న ప్రపంచ కమ్యూనిస్టు సమావేశం ప్రారంభం ప్రావ్దా వెల్లడి

మాస్కో, డిసెంబరు 12

మాస్కోలో డిసెంబరు 15 వ తేదీన జరుగవలసివున్న ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభ సన్నాహక సంప్రదింపుల సమావేశం వాయిదా వడిందని, అది 1965 మార్చి 1 న ప్రారంభం కాగలదని 'ప్రావ్దా' సంపాదకీయ వ్యాసం ద్వారా నేడు వెల్లడించింది.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభకు సమగ్రమైన సన్నాహాలు చేయడానికి వీలుగా సన్నాహక సంప్రదింపుల సమావేశాన్ని వాయిదా వేయాలని సోదరపార్టీల సంఖ్యాధిక్యం ప్రాతినిధ్యంపై నిర్ణయించినట్లు "ప్రావ్దా"సంపాదకీయం వివరిస్తున్నది.

ఐరాస భవనానికి అరమైలు దూరంలో డైనమైట్ కడ్డీలు

న్యూయార్క్, డిసెంబరు 12

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయానికి సుమారు అరమైలుదూరంలో మూడు డైనమైట్ కడ్డీలను పోలీసులు నేడు కనుగొన్నారు.

వీటికి "ఎలక్ట్రికల్ డార్జి" చేస్తేదాలు ఇవి పేలిపోయి వుండేవి.

వీటిని కరెంట్‌ద్వారా పేల్చటానికి అమర్చిన ఒక్కొక్క డైనమైట్ కడ్డీకి రెండేసి టోపీలవంటి కప్పులు అమర్చబడి వున్నాయి.

హ్యూగో విప్లవ విద్రోహ బాంబు ఐరాస భవనంపై విన్న ఎలక్ట్రికల్ మోడారు పిరంగి లేక ప్రేల్చిన విషయం పాఠకులకు విదితమే.

వీటిని మొదటి అవెన్యూ 38 వ వీధిలో ఒక మూల పోలీసులు కనుగొన్నారు.

ఐరాస ప్రధాన కార్యాలయం మొదటి అవెన్యూ 42 వ వీధిలో వుంది.

కట్టకట్టి ఒక మూలోవున్న ఈమూడు డైనమైట్లను మొదట ఒక వ్యక్తి చూశాడు. అతడు ఒక స్త్రీతోను బాబువితోను కలిసి భారీగా వర్షం పడుతున్న సమయంలో మొదటి అవెన్యూగుండా పోతూ ఈ కడ్డీల కట్టను చూశాడు. దానిని తీసుకొని దగ్గరలోనే వున్న ఒక గేరేజీకి వెళ్ళాడు. ఆ గేరేజీ యజమాని రాబర్ట్ వీటిని డైనమైట్లని గుర్తించి పోలీసులకప్పగించాడు.

బ్రిటిష్ గయానా

మైనారిటీ పార్టీల ప్రభుత్వ స్థాపనకు గవర్నరు పన్నాగం

జార్జిటౌన్, (బ్రి. గయానా) డిసెంబరు 12

బ్రిటిష్‌గయానా పీపుల్స్ నేషనల్ కాంగ్రెసుపార్టీ నాయకుడు పోర్స్ట్ న్ను కొత్త ప్రభుత్వం యేర్పాటుచేయవలసిందిగా కాను ఆహ్వానించాం నంటూ, బ్రిటిష్ గవర్నర్ రివర్స్ ల్యూట్ నేడొక పత్రికా ప్రకటన చేశాడు

తన ప్రభుత్వం రాజీనామా యివ్వడంటూ, ప్రధాని జగన్ (తమయన పార్టీదే కొత్తగా ఎన్నికయిన జాతీయాసనభలో ప్రతిపక్షస్థానం) చేసిన ప్రకటన పరిశీలించ యేర్పడిన రాజకీయ క్లిష్టత యథాతథంగానే వుంది.

బ్రిటిష్ వలసకాల కార్యదర్శి డాక్టర్ జగన్‌కు "నహేతుకంగా" వ్యవహరించినందుల పిందని పలహాయిస్తూ విన్నసే ఒక లేఖ రాశారు.

డాక్టర్ జగ్నాథ్‌మంత్రి పార్టీకి చెందిన 22 మంది కట్యులను విన్న సమావేశపరిచి, తన మంత్రి వర్గం జాబితాను తయారు చేశారు." నా ప్రభుత్వంలో అన్ని జాతుల వారికీ ప్రాతినిధ్యం వుంటుంది. ఎవరిపట్లా ఎలాంటి వివక్షణ వుండదు. దేశప్రయోజనాలకు యిదే శ్రేయస్కరం' అంటూ ఆయన ఒక ప్రకటన చేశారు.

ప్రధాని జగన్ కూడా విన్న తమ పార్టీ కానసభ్యులు 24 మందిని అనాంతికంగా సమావేశపరచి, తమ ముందు వ్యూహం గురించి మరీర్ఘంగా చర్చలు జరిపారు.

ఎన్నికలకు ముందూ, ఎన్నికలసందర్భంలోనూ కాంగ్రెస్ అక్రమాలగురించి ఒక వివరమైన నివేదికను తయారుచేసి, ఎన్నికలను పర్యవేక్షించిన ఆరు కామన్వెల్త్ దేశాల ప్రతినిధులకు పంపాలని నిర్ణయించినట్లు సమావేశం అనంతరం పార్టీ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

త్రిపురా సరిహద్దున పాకిస్తాన్ సైనికుల కాల్పులకొనసాగింపు

అగర్తలా, డిసెంబరు 12

త్రిపురా రాష్ట్రంలోని సరిహద్దు గ్రామమైన కరంగిచేరా గ్రామంపై, మందు ఎట్టి హెచ్చరికలు లేకుండా తూర్పుపాకిస్తాన్ రైఫిల్ దళం నైనికులు డిసెంబరు 7 మంది ప్రారంభించిన కాల్పులను ఇంకా కొనసాగిస్తున్నట్లు అధికారయుతంగా వే దిక్కుడ ప్రకటించ బడింది.

ఈ కాల్పుల విషయమై తిరిగి తూర్పు పాకిస్తాన్ అధికారులకు తమ ప్రతినిరసనను త్రిపురా రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

భూమికోసం, భుక్తికోసం, విముక్తికోసం వీరోచిత తెలంగాణా రైతు, కూలి పోరాటం (1946 అక్టోబరు-డిసెంబరు)

విశాలాంధ్ర

ఏం చేస్తున్నట్లు?

ఐక్యరాజ్య సమితి కార్యాలయంపై క్యూబా విప్లవ విద్రోహులు మోటార్ ఫిరంగిగుండ్ల వర్షం కురిపించుతూవుంటే అమెరికా రక్షణ కాళ్ళు ఏం చేస్తున్నట్లు? సోవియట్ పతాకాను అవమానపరుస్తుంటే, బ్రిటాన పర్వసత్య నమావేశంలోనికి విద్రోహులు చొరబడటానికి యత్నిస్తూ వుంటే, అమెరికా పోలీసు బలగం, సైనిక సిబ్బంది, రక్షణ కాళ్ళ ఏమైనట్లు?

ఈ పుటవ నాగరిక ప్రపంచ ప్రజల్ని ఆశ్చర్యచకితుల్ని చేయడం తిన్నా ఆగ్రహ వరవశులను చేస్తుంది. ఆద్యశీడు కెన్నెడిశే రక్షణ కల్పించ లేని అమెరికా పాలకవర్గ రాజకీయా లలోనే ఈ లోపమున్నది.

శ్వేత జాత్య హంకారానికి గురి యౌతున్న నిగ్రోలకు ఈనాడు అమెరికాలో రక్షణలేదు, హత్యలు, దోపిడీల దుస్సాహన విధానాన్ని ఉగ్గు పాలతో రంగరించి పోస్తున్నదా అమెరికా అని అనిపించుతుంది. మైనా రిటీ దాటని పిల్లల దగ్గరనుండి పెద్దల వరకు హత్య, దోపిడీ మొదలైన నేరాలు చేస్తున్నాడు, వైగా అమెరికా చలనచిత్ర రంగం ఈ దురంతాలకు ప్రోత్సాహమిస్తున్నది.

అనేక దేశాలలో ప్రజల ఆగ్రహానికి గురియై, పదవులు కోల్పోయిన, రాజ్యాల పోగొట్టుకొన్న పెట్టుబడిదారీ వర్గంపు ఆశ్రయమిస్తోంది అమెరికా, వారు తమతమ దేశాలలోని అభ్యుదయ కాముక ప్రభుత్వాలపై కుట్రలు చేస్తుంటే, విద్రోహం తల పెడుతుంటే ప్రోత్సాహ మిస్తున్నది అమెరికా. అందుకనే ఈ నాడు ఎందరో రాజకీయ విద్రోహులకు న్యూయార్క్ నగరం శరణాలయ మైంది.

వియత్నామ్ లో వీపుపగిలినా, కూబాలో కోరలూడినా, కాంగోలో శృంగభంగమైనా, ఆ విద్రోహ "అనాధ"లకుఆశ్రయం అమెరికాయే.

ఇంతటి కడుష్ట రాజకీయ వాతావరణంలో ఐరాన నమావేశాలు వని చేయవలసి వస్తున్నవి.

క్యూబా విద్రోహులు నేడు తల పెటిన అఘాయిత్యం మొదటిసారి జరిగినదికాదు. ఇంత తీవ్రస్థాయిలో గాకున్నా, ఇంతకుముందు కూడా ఇలాంటి దుస్సంఘటనలే జరిగాయి ప్రపంచంలో ఏ మూల ప్రజా చైతన్యం కన్పించినా అక్కడి ఉద్యమాలను అణచడానికి అమెరికా తగుదునంటూ తయారౌతున్నది.

సైన్యాలను, విమానాలను, నౌకాదళాలను దూకించుతూంది. ఇదంతా ఎవరి "రక్షణ"కో నని సాకు చెబుతుంది.

కాని ప్రపంచ అస్తిత్వానికే బాధ్యత వహించవలసిన ఐరానకే దిక్కులేక పోతే ఏమిటి?

క్యూబా దేశ ప్రతినిధి డార్టర్ జివేరాను హత్య గావించడం తమ ధ్యేయమని ఈ విద్రోహులు బాహాటంగా చెప్పుకొన్నారు ప్రపంచ అగ్రరాజ్యాంలో ఒకటి యే గాక, ప్రపంచ ప్రజల అత్యధిక భాగంచే మన్ననలు పొందిన ఒక రాజ్య పతాకను వీరు అవమాన పరచారు. వీరికంత దమ్ము ఎక్కడినుండి వచ్చింది?

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా మున్నగు ప్రాంతాలలో స్వాతంత్ర్య ఉద్యమాలు పెల్లుబుకుతున్నాయి. వలస పాలననుండి సామ్రాజ్యవాద శృంఖలాల నుండి అనేక దేశాలు విముక్త మయ్యాయి ఈ స్వాతంత్ర్య ఉద్యమాలను అణచడానికి సామ్రాజ్యవాదులూ, వలస పాలకులూ, పెట్టుబడిదారీ దోపిడీ వర్గాలూ కిరాయి సేనల ముఠాలను నిర్మించుతున్నాయి ఈ కిరాయి సేవల్ని వియత్నాంలో కాంగోలో, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నాయి

కాంగోలోని విదేశీయులకు రక్షణ లేకపోవడం వల్లనే కాము కోక్యం కలుగచేసుకో వలసివచ్చిందంటూ బెల్జియం ప్రతినిధి కుంటి నమర్థన చేసుకొంటూ ప్రసంగిస్తున్న వమయంలోనే, ఐరాన వివిధదేశ ప్రతినిధులకు రక్షణలేకపోవడం విడ్డూరం కాదా?

అందుచేతనే గతంలో ఐరాన ప్రధాన కార్యాలయాన్ని న్యూయార్కు నుండి తరలించాలని ప్రతిపాదనలు వచ్చాయంటే ఆశ్చర్య మేమున్నది? ఐరాన ప్రతినిధులకు ముఖ్యంగా ఆఫ్రికా ఆసియా ప్రతినిధులకు, విప్లవ ప్రభుత్వ ప్రతినిధులకు అమెరికాలో రక్షణ కరువైందని, భద్రతా వంఘా నికే భద్రత శూన్యమౌతున్న దని ఇంకా వివరించడంలో తప్పేముంది?

అప్రతిష్టాకరమైన ఈ దుందుడుకు చర్యలను నివారించడంలో అమెరికాకు ముఖ్య బాధ్యతవున్నది.

ఐరానలో వివిధదేశాల ప్రతినిధులకు రక్షణేగాదు, వారి గౌరవాన్ని కూడా సంరక్షించవలసిన బాధ్యత అమెరికాది ఈ విషయంలో ఏమాత్రం అది అసమర్థత ప్రదర్శించినా, ప్రపంచ ప్రజాసీకం సహించబోదు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి

డిసెంబరు 15 న రెండు నిముషాలు మౌనం పాటింపు

హైదరాబాద్, డిసెంబరు 12

పొట్టి శ్రీరాములు వర్ధంతి దినోత్సవమైన డిసెంబరు 15 న, ఉదయం 11 గంటలకు రెండు నిమిషాలు మౌనం పాటించాలని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రత్యేకంగా ఏర్పరచి, ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా దీమాంయ చేస్తూ, 58 రోజులు నిరాహార దీక్ష వహించి, డిసెంబరు 15 న పొట్టి శ్రీరాములు మరణించిన విషయం అందరూ ఎరిగినదే.

ఈ మౌనం పాటింపు కాలాన్ని, సూచించేందుకు సెక్రటేరియట్ భవనం వద్దగల సైరన్ డిసెంబరు 15 న, 10 58 గంటలకు కూత వేస్తుంది. తిరిగి మరల మరొక రెండు గంటల రెండు నిమిషాలకు కూస్తుంది.

భారత సింహళ ఒప్పందం అమలుకు గట్టి చర్యలు

తీసుకోబడు తున్నాయని శ్రీమతి సిరిమావో వివరణ

కొలంబో, డిసెంబరు 12

భారత సింహళ ఒప్పందాన్ని పరిపూర్తి కరంగా అమలు జరిపేందుకు సమర్థ వంతమైన చర్యలు తీసుకోబడుతున్నాయని సిం హళ ప్రధాని శ్రీమతి సిరిమావో నేడు చెప్పారు.

లంక ప్రీడం పార్టీ 12 వ వార్షికసభలో ప్రసంగిస్తూ ఈ ఒప్పందం జరిగినందుకు సింహళీయులు గర్వపడాలని. దీనివలన గా 5 లక్షల 25వేలమంది భారతీయులు సింహళం నుండి భారతదేశం వెళ్ళిపోతారని ఆమె చెప్పారు.

ఈ ఒప్పందం వ్యక్తిరంగా తన విజయం కాదని సింహళ సామాన్య ప్రజల విజయమని, రాజకీయపార్టీలు, వార్తా పత్రికలు తమ వయంగురించి ఏ విధమైన ప్రచారం కొనసాగించినా దేశభక్తులైన సింహళప్రజానీకం తాను చూపించిన పరిష్కారాన్ని పూర్తిగా ఆమోదిందారని ఆమె అన్నారు.

జరిగిన విధానం ప్రాతిపదికపై రూపొందిన సింహళ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ఆమె గట్టిగా సమర్థిస్తూ, తనవిధానం ప్రపంచ శాంతికే గాకుండా సింహళ అంతరంగిక వమస్యల పరిష్కారానికికూడా తోడ్పడిందన్నారు.

ధాన్యం కొనుగోలుకు మార్కెటింగ్ సొసైటీలకు అడ్వాన్సు

రు. 2 కోట్లు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వ అంగీకారం

హైదరాబాద్, డిసెంబరు 12

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఉత్పత్తి దార్ల నుండి ధాన్యం కొనుగోలు చేసే ప్రభుత్వానికి వప్తయి చేసేందుకు సహకార మార్కెటింగ్ సొసైటీలు ఆగీకరించాయని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వి తిమ్మారెడ్డి నేడిక్కడ విలేకరులతో చెప్పారు

ఆహార ధాన్యాల కొనుగోలు నిమిత్తం ఈ సొసైటీలకు రెండు కోట్ల రూపాయలు అడ్వాన్సుగా ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిందని కూడా ఆయన చెప్పారు. ఆధ్యతన ధనిలో ఈ సొసైటీల కవీపం లక్ష టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగలవని అనిస్తున్నామన్నారు.

ధరల తగ్గుదలకు, కృత్రిమ నిరోధానికి, వివిధ మయదార్ల వహకార వంస్థల ఉపయోగకారులని తాము విశ్వసిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వినిమయదార్లు తమ సహకార వంస్థల ద్వారా వారావరి ఉత్పత్తిదారులనుండే ధాన్యం పొందగలరని తద్వారా దళారీ వద్దకి తొంగి పోయి కష్టి జరిగే అవకాశం లేకుండా వుంటుందని అన్నారు.

చెదువు లోతట్టు భూములు మున్న గు రొన్ని భూముల సాగుపై ఉన్న నిర్బంధాలను సడలించాలని కూడా శ్రీమతి రెడ్డి సూచించారు. చెదువు లోతట్టుభూముల సాగుకు అనుమతించడ మువల్లా రాష్ట్రంలో ఆహార ఉత్పత్తి ఇరవైశాతం కాగలదన్నారు.

రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల చెదువు లోతట్టు భూములు ఉన్నాయనీ వీటిలో వేవని కాంలో ఒక్కొక్క చెదువులో మూడు నాలుగు ఎకరాల భూమిని సాగుకుఅనుమతి స్తే రాష్ట్రంలో ఆహార ఉత్పత్తి మూడు, నాలుగు లక్షల టన్నుల మేరకు పెరగగలదని చెప్పారు.

యుద్ధ కాలంలో అధికాహారోత్పత్తి కార్యక్రమం క్రింద లీజుకు యిచ్చిన విధంగానే ఇలాంటి భూములను రైతులకు లీజుకు యివ్వాలని కూడా ఆయన సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాలకు మరో నివారం శెలవు

కడప్తా, డిసెంబరు 12

ప్రభుత్వకార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు నెలలో మొదటి శనివారం కూడా ఆదనంగా శెలవు ఒక ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇప్పుడు ప్రతి నెలా రెండవ శనివారం మాత్రమే శెలవు యిస్తున్నారు.

1962 పంచవర్షప్రణాళిక అత్యవసర పరిస్థితి ప్రకటనతో రోజూకార్యాలయాల పనివేళలు పెంచడం జరిగింది. విప్లవ ప్రభుత్వాలు స్టాఫ్ కొన్నిట్ల పూర్వపు మీ గంటలనే తిరిగి ప్రవేశపెట్టాలని కోరడం మొదలు పెట్టాయి.

నెలలో మరో శనివారంనాడు పూర్తిశెలవు, రెండు శనివారాల్లో సగం పూటలు శెలవు లేదా శీతాకాలం మేరకు మూడవ వర్షం సగంగా అత్యవసర పరిస్థితికి పూర్వం ప్రస్తుత పని గంటలు పునరుద్ధరిం - యా వ్యాహ్మాయాల్లో వేరే తమకు సౌ వుంటుందో శెలయజేయవలసిందిగా మధ్యనే కేంద్ర హోంమంత్రిత్వశాఖ విడి స్టాఫ్ కొన్సిల్కు ఒక సర్క్యులర్ పంపిని ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకు తదుపరి హోంశాఖ ఈ విషయం నిర్ణయం చేస్తుంది.

ఆగ్నేయాసియా దేశాలలో శ్రీ స్వరణ్ సింగ్ పర్యటన

న్యూయార్క్, డిసెంబరు 12

భారత విదేశాంగామంత్రి శ్రీ స్వరణ్ సింగ్ జనవరి మాసంలో ఆగ్నేయాసియా దేశాలలో పర్యటిస్తాడు.



మహా వత్యాగ్రహ పోరాటం – పార్లమెంటు భవనం ముందు ప్రదర్శన (1964 ఆగస్టు)

ఉజ్వల పోరాటాల వారసత్వంతో ముందుకు సాగిపోతున్న కమ్యూనిస్టుపార్టీ వీర చరిత్ర

భారత కమ్యూనిస్టుపార్టీ నప్తమ మహాసభ ప్రారంభమైంది. స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో అనేక మహోజ్వల ఘటాల్ని నిర్మించిన అమరవీరుల విస్ఫార్థి త్యాగాన్ని, సాహనాన్ని, ప్రజా సేవనీ దార నత్వంగా పుణికి పుచ్చుకొన్నది కమ్యూనిస్టుపార్టీ.

అది 1968 సెప్టెంబరు నెలలో ఒకరోజు. ఆ నాడు ఆదివారం. మధ్యాహ్నం అయ్యే వరికి ధిల్లీ నగరవీధులన్నీ వడలు వేలాది ప్రదర్శకుల యిచ్చే వినాదాలతో మారుమ్రోగాయి. అదే మహా విక్షానని యాత్ర. భారత కమ్యూనిస్టు పార్టీ అధిక వన్నులకు అధిక ధరలకు వ్యతిరేకంగా జరిపిన మహా ప్రదర్శనం.

భారత ఉపఖండ మంతటి నుండి వచ్చిన ఒక మహాజనదానిని శౌరటం వెనుక శౌరటం వరకి ధిల్లినగర వీధులలో ముందుకు సాగి పార్లమెంటుకు చేరిన ఆత్యద్భుత దృశ్యాన్ని చూసిన వారెవరూ మరచిపోలేరు. అందులో పంజాబునుండి వచ్చిన రైతులు, బొంబాయి నుండి వచ్చిన కార్మికులు, ధిల్లి నుండి వచ్చిన ఆఫీసు ఉద్యోగులు, ఆ ధ్ర, తమిళనాడుల నుండివచ్చిన మహిళా వలంటీర్లు ఉన్నారు.

ఆనాడు నెరసినశ్చర్యతో ఒక వృద్ధసిక్కు రైతు, ఎర్రండా చేతపట్టుకొని ఎదైనమిదేళ్ళ యువకునివరె అంగిడా వెనుకుంటూ ముందుకు నడుస్తూ..పే... ఆలోదనలు గత కాంప్రెస్ ఒక్కసారి వరుసలు తీరాయి అప్రతిహత ధైర్య, సాహసాలతో, ఆమోఘమైన త్యాగ దీక్షతో జరిపిన మహత్తర పోరాటగాథల స్మృతితో మెసిలాయి.

ఎన్నెన్ని పోరాట మట్టాలు, ఎందరు వురుషులు, స్త్రీలచేసిన మహోన్నత త్యాగాలు, భారత స్వాతంత్ర్యోద్యమ ధర్శకర్తలో ఎన్ని మహోజ్వలమైన పుటలను వీరు రచించారు? వీరుచేసిన మహోన్నతత్యాగాల్నిచూచినిన్నేకు లక్షల ప్రజలకు శ్రేతులై పోరాట రంగంలోకి దుమికారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకోసం తమ సర్వస్వాన్ని ధారపోశారు.

అమెరికాసుండి అయుధాలను, ధనాన్ని సేకరించి తమ మాతృభూమి నిబ్రిటిష్ సామ్రాజ్యవాద నిరంకుశ పాలననుండి విడిపించడానికి, స్వేచ్ఛాభారత నౌ ధ్రువమని సగర్వంగా చాటుకొనడానికి ఎన్నివేలమైప్రజ ఆమెరికాసుండి భారతదేశానికి ప్రయాణం చేసి వచ్చారు గదర్ వీరులు. కామగాటమారు ఓడ ఆయుధాలతో, ధనంతో భారతదేశతీరం నమీపించేవరికి చారిత్రదరిని బ్రిటిష్ సామ్రాజ్యవాద నిరంకుశ పాలకులు బంధించి శైక్ష్యపాలు వేసి ఉరితీశారు. ద్వీపాంతరవాస శిక్షలు విధించి, ఈ వంజాబు వీరపుత్రులు ఎంతటి అవమాన విప్లవోత్సాహంతో ఆ హోర విర్ణయాలను ఆనుభవించారు.

"ఇంక్విలాబ్ జిందాబాద్" అంటూ ఉరికంబాన్ని కౌగలించుకొన్న భారత మహా విప్లవ మోధుడు భగత్‌సింగ్, ఆ మహావీరుని వీడు సంస్మరించుకుంటూ ఎంతమంది భారతదేశం ఆ మూలనుండి ఈమూలవరకు రణరంగంలోకి పురికొరు.

శత్రువు ముఖాముఖి ఎసురువరినప్పుడు లలో ప్రజల సాయుధ పోరాటం...

పెంగాల్ రైతాంగం జరిపిన "తేభాగా," మహా ఉద్యమం... వంజాబ్ రైతులు మోడి ఉ రెండువంతుల పంటలోపం జరిపిన పోరాటం.

చివరకు భారత స్వాతంత్ర్య అవతరణ అగస్టు 15 వ తేదీ. కార్మికుల కర్షకులవీరుల హృదయాలలో భారత స్వాతంత్ర్య భానుడయా వికి ఉన్నిన స్వాగతం. కాని తమ జీవిత పరిస్థితులుమెరుగుపరచుకోవచ్చునని,మనిషిని పీల్చుకు మనిషి గానివే దోపిడీ అంత మొంద్చేందుకు పోరాటాలు కొనసాగించు.

నైజాం నవాబు యుద్ధమూపు పూ 35 విరుద్ధపోలాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణా పోరాటం, రైతాంగ విప్లవ కృత్యాలకు వ్యతిరేకంగా తెలంగాణా వీరప్రజలు, వీరవనితల పోరాటం...

మహారాష్ట్రలో వర్లి రైతుల భూమిపై హక్కులకోసం సాగించిన పోరాటం...పోలీసు కాల్పులు.

దేశమంతటా పోలీసుల హింస విరుద్ధ విధానం, ఆనంత్యాక కార్మిక కర్షక యోధుల రక్త బలిదానం, కార్మికవర్గ ఉద్యమంపట్ల కమ్యూనిస్టు ఉద్యమంపట్ల అచుదురు విశ్వాసం, దీక్ష...

మొదటి జనరల్ ఎన్నికలు...కేరళలో రెండవ పెద్ద పార్టీగా కమ్యూనిస్టు పార్టీ విజయం...

కాశ్మీర ప్రజల రక్త తర్పణ కోసం, ఆంధ్ర, మహారాష్ట్రలకు జరిగిన పోరాటాలు, కాల్పులు, మరణాలు

గోవా విముక్తి పోరాటం విదేశీయ వాలం బీర్లపై కాల్పులు...సాంతాల్ పైన్యం తుపాకి గుండ్లకు, గోవా విముక్తి జరి.

రెండవ జనరల్ ఎన్నికలు కేరళ ప్రజలు కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని ఎన్నుకొని అధికారంలోకి రమించు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా ఈ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం యావద్భారత దేశంలోను విరసన ప్రదర్శనలు

అనేక కార్మికవర్గ పోరాటాలు...ఉమ్మెడ్ పూర్ వమ్మెం, రేవు, డాక్ కార్మికుల దేశవ్యాపిత పోరాటాలు, రైల్వే కార్మిక వమ్మెలు, కొల్కా కాల్పులు.

అనేక రైతాంగ పోరాటాలు' వంజాబు అధివృద్ధి లేకి వ్యతిరేకంగా పోరాటు, కేరళ వ్యవసాయ నంస్కరణం రక్షణకు ఆందోళన ఆంధ్ర అధికశాస్త్ర త్యాగిలేకోద్యమం.

ఇవీ కమ్యూనిస్టుపార్టీ మహోజ్వల దర్శిత్రలో ఇకీ అమరవీరుల త్యాగాలతో నిర్మించిన పార్టీ. ఒక మహోద్యమంగా ప్రభవించిన పార్టీ. భారతదేశం ఉన్నమ వృద్ధుడు, వ్యక్తిదుడు వచ్చి చేరిన పార్టీ. భారత స్వాతంత్ర్యోద్యమ సంగ్రామాల్నిటిని తనలో ఇముడ్చుకొని, జాతీయోద్యమంలో ఉన్నమ మైన పాత్రనత్యాన్నంతము స్వీకరించుకొని - ముందుకు సాగుతున్న పార్టీ

ఆనంఖ్యాకమైన అమరవీరుల రక్త బలి దానాలతో నిర్మించిన ఈ పార్టీని ముందుకు తీసుకుపోదామని నేను తిరిగి ప్రతిజ్ఞ చేదాం. ఈ అమరవీరుల రక్తంతో అరుణారుణమైన ఈ అమర పతాకము చే బూ మించుదాము.

యుగోస్లావియా పార్లమెంటుకు పోటీచేసే అవకాశం

బెల్‌గ్రేడ్, డిసెంబరు 12

పార్లమెంటు స్థానాకి ఒకరికన్న ఎక్కువ అభ్యర్థులు పోటీ చేయటానికి అనుమతిస్తూ పార్లమెంటు చేసిన వవరణ ప్రజాస్వామ్య విస్తరణకు దోహదం చేస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ వవరణను పార్లమెంటు గతయూకంతో ఆమోదించింది. ఈ వవరణ మరింత ప్రజాస్వామికమైన వరిస్థితులను కల్పించగలదని అధికారవర్గాలు వ్యాఖ్యానించాయి. యుగోస్లావియా నూతన రాజ్యాంగవద్ధతిని అనువరించి గతనంవత్సరంఎన్నికైన సభ్యులలోవగంమంది సభ్యత్వం వచ్చే వంవత్సరం ఏప్రిల్ మానంతో రద్దుచేసి వేయబడుతుంది. ఖాళీ ఏర్పడిన స్థానాలకు తిరిగి ఎన్నికలు జరుగుతాయి. ఈ ఎన్నికలకు ముందుగా పార్లమెంటు ఈ సూతన సవరణను ఆమోదించడం అధికతర ప్రాముఖ్యం గలిగిన ఏవయంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

యుగోస్లావియా పార్టీ ప్రధానకార్యదర్శి పదవికి తిరిగి టిటో

బెల్‌గ్రేడ్, డిసెంబరు 12

యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి అధ్యక్షుడు టిటో పేరును మహాసభలో నేడు ప్రతిపాదించినపుపుడత్యధిక పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు. దాదాపు 1600 మంది ప్రతినిధుల టిటో అభ్యర్థిత్వాన్ని ఐదవుతూ హర్షధ్వానాలు చేశారు.

అధ్యక్షుని ఎన్నిక. కేంద్ర కమిటీ సభ్యుల ఎన్నిక రేపు జరుగుతాయి. కేంద్ర కమిటీలో 155 మంది సభ్యులుంటారు.

టిటో పత్రికా గోష్ఠి

యుగోస్లావియా కమ్యూనిస్టు లీగ్ ప్రధాన కార్యదర్శి పదవినుండి హార్వర్ టిటో వైదొలగుతానని వత్రికా ప్రతినిధులకు నిన్న ప్రకటించిన వ్రస్తుతం నైతిక, రాజకీయ పరిస్థితులు చాలా సంక్లిష్టంగా వున్నాయని, టిటో విన్న జరిపిన వత్రికాగోష్ఠిలో పట్టికర్తల కతలని తేలింది.

తన ఆరోగ్యం దాలా బాగున్నదనీ, తన వనిని తాను కొనసాగించగల శక్తి తనకు వున్నదని ఆయన అన్నాడు.

ఏమయినా ప్రధాన కార్యదర్శిగా ఎవరుండాలనే విషయాన్ని తేల్చవలసింది పార్టీ మహానభలని చెప్పాడు. ప్రధాన కార్యదర్శిగా వుండమని మహాసభ కోరినప్పుడు తానందుకు అంగీకరించకపోతే బాధ్యతరహిత వదవి పారిపోయే వాడిగా పరిగణించబడతానన్నాడు.

టిటో జరిపిన ఈ గోష్ఠికి సుమారు 100 మందికిపైగా విదేశీప్రతికా విలేకరులు హాజరయ్యారు.

జాతీయ, అంతర్జాతీయ విషయాలపై అడిగిన అనేక ప్రశ్నలకు 90 నిమిషాలు ఆయన నిర్విరామంగా సమాధానం చెబుతూ వైరోలో తాను చెప్పిన అంశాలు గుర్తు చేశారు. కాంతి పరిస్థితులలోనే వలవవిధానపు వంటి సమస్యలు పరిష్కారం కాగలవన్నాడు. కాంతి పరిస్థితులలోనే పదు ఆసియా దేశాల స్వాతంత్ర్యం పొందిక విషయాన్ని ఆయన తీవ్ర విశ్లేషణ దృష్టికి తెచ్చాడు.

యుగోస్లావియా, ఇండోనేషియా దేశాల మధ్య వంబంధాలు దెబ్బతున్నాయనే వార్తలు ఆధార రహితమయినవన్నాడు.

యుగోస్లోయాలో గత 20 వంవత్సరాలలో తాము సాధించిన దానిని చూసి వంతృప్తి పడటంలేదని, ఇంకా సాధించవలసినవి చాలా వున్నాయని టిటో అన్నాడు.

రోషాలు గురించి ప్రస్తుత మహాసభలో ప్రతినిధులు చేస్తున్న విమర్శలు తనకు వంతృప్తిని కలిగిస్తున్నాయనీ, అటువంటి విమర్శలవల్ల పార్టీ బలహీనపడకపోగా ప్రజల లో విశ్వాసం పెరుగుతుందని అన్నాడు.

ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 12

అధికార భాష తదితర సమన్యలను గురించి చేవటినుండి ఇక్కడ ప్రారంభమయ్యే ముఖ్యమంత్రుల సమావేశం చర్చిస్తుంది.

హోంమంత్రి శ్రీ నందా ఈ సమావేశాన్ని జరుపుతున్న విషయం విదితమే.

రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశానికి ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు బహుశా హాజరు కాకపోవచ్చునని తెలిస్తున్నది.

ఆహార ధట్టాన్ని ఉమడి చర్చడం, వ్యాపారిలో వంపు వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడం, అవినీతి నిర్మూలన, వరిపాలనా వంస్కరణలు, భాషా యప్రయోగానికి, వంబంధించిన వివిధ వమస్యలు ఇతివృత్తం కాగలదన్నారు.

గతంలో యీ వందర్భంగా జరిగే వంగీత గోష్ఠి లన్నింటిలో అరిందియా రేడియోనుండి ప్రసారం చేస్తుండేవారు. అయితే యీసారి ఉత్సవ సమితి కార్యదర్శి శ్రీ పార్థాల్ టి. యస్. మణి అయ్యర్ ఇందుకు అత్యంతరం చెప్పారు.

ఈ ఉత్సవం సందర్భంగా విద్యార్థులలో వమష్టిగా గానం చేసే 'వందరత్న కృతుల' కార్యక్రమాన్ని మాత్రమే ప్రసారం చేయడానికి అనుమతించాలని వారు నిర్ణయించారు.

తదుపరి మణి అయ్యరుకూడా తనపదవికి రాజీనామా ఇచ్చాడు.

చాప్రా దగ్గర బస్సు ప్రమాదంలో మృతుల పెరుగుదల

పాట్నా, డిసెంబరు 12

పాట్నా దగ్గర రైల్వే లెవెల్ క్రాసింగ్‌పై బస్సు, రైలు ఢీకొన్న వరితంగా జరిగిన ప్రమాదంలో మరణించిన వారివంఖ్య 34 కు పెరిగిందని అధికార పూర్వకంగా తెలియ తచ్చింది.

మహారాష్ట్ర ఆహారశాఖ మంత్రి పాటిల్ వందర్భంలో వెలువెలువున్న ఒక దివ్యాదీ తనిస్సూరుకి. ఒక హెడ్‌కానిస్టేబుల్‌తో తీవు ప్రమాదంలో గాయాలు తగిలాయి.

త్యాగరాజ ఆరాధన ఉత్సవప్రసారాలకు అభ్యంతరం

శ్రీ కాజమన్నార్ నిరసన

మద్రాసు, డిసెంబర్ 12

తిరువయ్యార్‌లో త్యాగబ్రహ్మ ఆరాధనోత్సవాల వందర్భంలో జరుగుతున్న గాన కచేరీలను రేడియోలో ప్రసారం చేయవిమ్మని కాదని ఉత్సవ విర్వాహకులు నిర్ణయించారు.

వారి యీ నిర్ణయానికి విరసన తెలియజేస్తూ నిర్వాహక వంఘ అధ్యక్షుడు డాక్టర్ పి. వి. రాజమన్నార్ తమ వదవికి రాజీనామా ఇచ్చారు.

గతంలో యీ వందర్భంగా జరిగే వంగీత గోష్ఠి లన్నింటిని అరిందియా రేడియోనుండి ప్రసారం చేస్తుండేవారు. అయితే యీసారి ఉత్సవ సమితి కార్యదర్శి శ్రీ పార్థాల్ టి. యస్. మణి అయ్యర్ ఇందుకు అత్యంతరం చెప్పారు.

ఈ ఉత్సవం సందర్భంగా విద్యార్థులలో కాంతి భద్రతల వమస్యను ఈ వమావేశం వివరంగా చర్చించ గలదని తెలిస్తున్నది.

1965 జనవరి 26 నుండి అధికారభాషగా హిందీని ప్రవేశపెట్టే విషయంలో ఉత్పన్న మయ్యే వమస్యలను గురించి ఈ వమావేశం వివరంగా చర్చిస్తుంది.

రేపు మధ్యాహ్నం ప్రారంభమయ్యే ప్రధాన వమావేశ చర్చలలో కాంతిభద్రతల పరిస్థితి ప్రధాన విషయంగా వుంటుంది.

బల్గేరియాకు భారతదేశంనుండి ముడిఇనుము ఎగుమతి

న్యూఢిల్లీ, డిసెంబరు 12

భారతదేశంనుండి 10 వేల టన్నుల ముడి ఇనుమును దిగుమతి చేసుకోడానికి వీలుగా బల్గేరియా వాణిజ్య ప్రతినిధివర్గం ఒకటి భారతీయ ఖనిజవ్యాపార కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

భారతదేశపు ముడిఇనుమును బల్గేరియా దిగుమతి చేసుకోవటం ఇదే మొదటి.

చిట్టగాంగ్ ఆయుధాగారం దోపిడీ తదుపరి జలాలీబాద్ కొండపై జరిగిన సాయుధపోరాటం (1930 ఏప్రిల్)

పట్టుభద్రులందరికీ యం. ఏ. పరీక్షకు ప్రివేష్ గా హాజరయే అవకాశం : ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ ఆమోదం

గుంటూరు, డిసెంబరు 12 కందకేయటానికి వైస్-చాన్సలర్ అంగీక రించారు.

విన్నకోట రవివర్మ చేసిన ప్రతిపాదనపై విస్తృతంగా చర్చ జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ సమావేశంలో పీట్ల ఏర్పాటు కొన్ని ప్రశ్నలకు వైస్-చాన్సలర్ సమాధానం ఇవ్వటం లోనే ప్రాధాన్యం చెందటం, ప్రధాన చర్చోపాంశాలైనాయి.

సెనేట్ సమావేశానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఏ. యల్ నారాయణ హాజరయ్యారు.

బందరయ్య పీట్ల ఏర్పాటుపై విర్ణ ప్రసంగించగా శ్రీ కందాళ పాయిల్ అవ్ ఆర్డర్ తీసి వైస్-చాన్సలర్ తనకు తోచిన పీట్లు ఏర్పాటు చేయవచ్చునని కందాళ సర్వేశ్వరశాస్త్రి వాదించారు. సెనేట్ సభ్యులకు ముందు వరుసలో స్థానం కల్పించి, వారి వెనక సభ్యులకు ప్రత్యేక సీట్లలో స్థానాలు ఏర్పాటు చేయాలని శ్రీ పద్మరయ్య నిరసన తెలిపారు.

విశ్వవిద్యాలయంలో ఇంచార్జుగా ఉన్న వైస్ చాన్సలర్ అనుగుణంగానే ఈ ఏర్పాటు చేయబడిందని, ఈ ఏర్పాటు తన పూర్తి బాధ్యత మీదనే చేశానని డా. ఏ. యల్. నారాయణ చెప్పారు.

విశ్వవిద్యాలయ పరిపాలనలోని అక్రమాలు, లోటుపాట్లు తొలగించుకు పోవటానికి తన ప్రసంగంలో 'కాలవ్యవధి' పేరుతో ఎత్తుగడలు వేస్తున్నారని శ్రీ బందరయ్య విమర్శించారు. పోయిన మార్చి సమావేశంలో పరిష్కారం చెప్పబడిన తన ప్రశ్నలను ఈ సమావేశం ఎజెండాలో కూడా చేర్చలేదని అయన అన్నారు.

ప్రస్తుతం అమలులోవున్న నిబంధనల ప్రకారమే, సమాధానం చెప్పదగిన ప్రశ్నలన్నింటికి ఎజెండాలో చేర్చామని శ్రీ ఏ. యల్. నారాయణ అన్నారు. వచ్చే మార్చి నాటికి సెనేట్ సమావేశం రెండు రోజుల పాటు జరుగుతుందని, అప్పుడు ఆ ప్రశ్నలన్నింటికి ఎజెండాలో చేరుస్తామని అయన చెప్పారు.

ప్రశ్నలన్నింటికి సమాధానం ఇవ్వటాన్ని కోరే సమావేశం వరకు వాయిదా వేయవచ్చని కొన్ని సిండికేట్ సభ్యులు సూచించారు. ప్రధాన ప్రశ్నలన్నింటికి సమాధానాలు ఇవ్వటంలో ప్రత్యేకత ఏమీ లేదని, ప్రధాన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటంలో ప్రత్యేకత చెందటం, ప్రధాన ప్రశ్నలు చర్చోపాంశాలైనాయి.

సెనేట్ సమావేశానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఏ. యల్ నారాయణ హాజరయ్యారు.

బందరయ్య పీట్ల ఏర్పాటుపై విర్ణ ప్రసంగించగా శ్రీ కందాళ పాయిల్ అవ్ ఆర్డర్ తీసి వైస్-చాన్సలర్ తనకు తోచిన పీట్లు ఏర్పాటు చేయవచ్చునని కందాళ సర్వేశ్వరశాస్త్రి వాదించారు. సెనేట్ సభ్యులకు ముందు వరుసలో స్థానం కల్పించింది. ఆ మేరకు ఆవరణ సభ్యులకు ప్రత్యేక సీట్లలో స్థానాలు ఏర్పాటు చేశారని శ్రీ పద్మరయ్య నిరసన తెలిపారు.

విశ్వవిద్యాలయంలో ఇంచార్జుగా వున్న వైస్ చాన్సలర్ అనుగుణంగానే ఈ ఏర్పాటు చేయబడిందని, ఈ ఏర్పాటు తన పూర్తి బాధ్యత మీదనే చేశానని డా. ఏ. యల్. నారాయణ చెప్పారు.

విశ్వవిద్యాలయ పరిపాలనలోని అక్రమాలు, లోటుపాట్లు తొలగించుకు పోవటానికి తన ప్రశ్నలను 'కాలవ్యవధి' పేరుతో ఎత్తుగడలు వేస్తున్నారని శ్రీ బందరయ్య విమర్శించారు. పోయిన మార్చి సమావేశంలో పరిష్కారం చెప్పబడిని తన ప్రశ్నలను ఈ సమావేశం ఎజెండాలో కూడా చేర్చలేదని అయన అన్నారు.

ప్రస్తుతం అమలులోవున్న నిబంధనల ప్రకారమే, సమాధానం చెప్పదగిన ప్రశ్నలన్నింటికి ఎజెండాలో చేర్చామని శ్రీ ఏ. యల్. నారాయణ అన్నారు. వచ్చే మార్చి నాటికి సెనేట్ సమావేశం రెండు రోజుల పాటు జరుగుతుందని, అప్పుడు ఆ ప్రశ్నలన్నింటికి ఎజెండాలో చేరుస్తామని అయన చెప్పారు.

ప్రశ్నలన్నింటికి సమాధానం ఇవ్వటాన్ని కోరే సమావేశం వరకు వాయిదా వేయవచ్చని కొన్ని సిండికేట్ సభ్యులు సూచించారు. ప్రధాన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటంలో ప్రత్యేకత ఏమీ లేదని, ప్రధాన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటంలో ప్రత్యేకత చెందటం, ప్రధాన చర్చోపాంశాలైనాయి.

ప్రైవేటుగా యమ్.ఏ.పరీక్ష అవకాశం

శ్రీ పద్మరాజు లాంటి వారికి ప్రైవేటుగా చదువుకొని యం. ఏ. పరీక్షలకు కూర్చునే అవకాశాన్ని కల్పిస్తూ సిండికేట్ నూతన నిబంధనలను రూపొందించాలని శ్రీ ఏ ఆదేశ్వరరావు ఒక తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఆ తీర్మానానికి శ్రీ కె వి వి రావు ఒక సవరణను ప్రతిపాదిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలోవున్న ప్రైవేటు యమ్ ఏ. పరీక్షలకు హాజరయే అవకాశాన్ని కల్పించాలని ప్రతిపాదించారు. వైస్-చాన్సలర్ తనకు తోచిన సలహా ఇవ్వగా ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సెనేట్ సమావేశం ఆమోదించింది.

ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ సభ్యుల ఎన్నిక

విశాఖపట్టణం, డిసెంబరు 11

నేడు సెనేట్ సభ్యులు శ్రీయుతులు వై. రామకృష్ణ (ఎసాల్, డాబా లోటేటి కనకరాజు (యం. యల్ సి.) కుదాల సర్వేశ్వరశాస్త్రి, కంచెర్ల శ్రీరామమూర్తి (యం. యల్ ఏ.) డాక్టర్ యం. యస్. కృష్ణారెడ్డిల ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

విశ్వవిద్యాలయ పరిపాలనలోని అక్రమాలు, లోటుపాట్లు తొలగించుకు పోవటానికి తన ప్రశ్నలను 'కాలవ్యవధి' పేరుతో ఎత్తుగడలు వేస్తున్నారని శ్రీ బందరయ్య విమర్శించారు. పోయిన మార్చి సమావేశంలో పరిష్కారం చెప్పబడిని తన ప్రశ్నలను ఈ సమావేశం ఎజెండాలో కూడా చేర్చలేదని అయన అన్నారు.

ప్రస్తుతం అమలులోవున్న నిబంధనల ప్రకారమే, సమాధానం చెప్పదగిన ప్రశ్నలన్నింటికి ఎజెండాలో చేర్చామని శ్రీ ఏ. యల్. నారాయణ అన్నారు. వచ్చే మార్చి నాటికి సెనేట్ సమావేశం రెండు రోజుల పాటు జరుగుతుందని, అప్పుడు ఆ ప్రశ్నలన్నింటికి ఎజెండాలో చేరుస్తామని అయన చెప్పారు.

ప్రశ్నలన్నింటికి సమాధానం ఇవ్వటాన్ని కోరే సమావేశం వరకు వాయిదా వేయవచ్చని కొన్ని సిండికేట్ సభ్యులు సూచించారు. ప్రధాన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటంలో ప్రత్యేకత ఏమీ లేదని, ప్రధాన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వటంలో ప్రత్యేకత చెందటం, ప్రధాన చర్చోపాంశాలైనాయి.

అకడమిక్ కౌన్సిల్ నుండి ముగ్గురి సభ్యుల ఎన్నిక

విన్న ఇక్కడ జరిగిన అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో సిండికేట్ సభ్యులుగా డాక్టర్ సి. వరహింహారావు (పెడికల్ కాలేజి, గుంటూరు) రెవరెండ్ ఫాదర్ గార్డన్ (ప్రిన్సిపాల్ ఆంధ్ర లియోలా కాలేజి, విజయవాడ) శ్రీ ఆర్. సుబ్బయ్య (ప్రిన్సిపాల్, ఆనకాపల్లి కాలేజి) గార్లు ఎన్నుకోబడ్డారు.

కాశ్మీరు యుద్ధవిరమణ శ్రేణిపై సంఘర్షణలు

రావల్పిండి, డిసెంబరు 11

గత బుధవారంనాడు కాశ్మీరు యుద్ధ విరమణ శ్రేణిపై రెండుచోట్ల జరిగిన పంపర్షణలలో 9 మంది భారతీయసైనికులు మరణించగా నట్టు పాక్ ప్రభుత్వ వర్గాలు వారు తెలియజేస్తున్నారు

మాజీ జమిందారు ఆత్మహత్య

ఆస్తిని స్వతంత్ర పార్టీకి సంక్రమింపచేస్తూ విలునామా

మద్రాసు, డిసెంబరు 12

ఆర్ని మాజీ జమీందారు రాజా సర్ ఎం గోపాలస్వామి రావుగారి హెడ్ విన్నపుదారులో ఎగ్మూరులోని తన నివాసగృహంలో ఆత్మహత్య చేసుకొన్నారు. ఆయన బ్రహ్మచారి. ఆయన వయస్సు 68 సంవత్సరాలు.

తన ఆస్తి సుమారు రు 1,25,000 లు విలువ చేసే యావదాస్తిని ఆయన స్వతంత్ర పార్టీకి చెందాలని వీలునామాద్వారా, మరి ఆత్మ హత్య చేసుకొన్నారు.

ఎగ్మూరులోని మెటర్నటీ ఆసుపత్రిని విస్తరించి చేయటం కోసం మద్రాసుప్రభుత్వం శ్రీ గోపాలస్వామి రావు సాహెబ్ భవనాన్ని డిసెంబరు 31 వ తేదీలోగా తమకు స్వాధీన పర్చాలని ఇటీవలే ప్రభుత్వం నుండి నోటీసు వచ్చింది.

ఇటలీలో పాత్రికేయుల సమ్మె విరమణ

రోమ్, డిసెంబరు 12

ఇటలీలో రెండురోజులుగా జరుగుతున్న పాత్రికేయుల సమ్మె నేడు విరమింపబడింది. పాత్రికేయుల సంఘానికి, యజమానులకు మధ్య రేపు సోమవారంనాడు రాజీ సంప్రదింపులు తిరిగి ప్రారంభమవుతాయి.

ఇటలీ కార్మికమంత్రి శ్రీకృష్ణ కల్పించుకొని, సమ్మెను విరమించవలసిందిగా కోరినందున సమ్మెను విరమించి, రాజీ సంప్రదింపులు తిరిగి ప్రారంభించడానికి అంగీకరించారు.

కిన్యా రిపబ్లిక్ అధ్యక్షులుగా కెన్యట్టా పదవీ స్వీకారం

నైరోబీ, డిసెంబరు 12

కిన్యా రిపబ్లిక్ ప్రథమ అధ్యక్షులుగా జోమో కెన్యట్టా నేడిక్కడ పదవీ స్వీకారం చేశారు. అనంతరం ఉపాధ్యక్షులు ఒగింగా ఓడింగా, ఇతర మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు.

తొలివార్త

నైరోబీ, డిసెంబరు 12

కిన్యా విన్న అర్ధరాత్రి బ్రహ్మాండంగా రిపబ్లిక్‌గా అవతరించింది. దీనితో 70 ఏళ్ళనుండి కొనసాగుతున్న బ్రిటిష్ వలసపాలన పూర్తిగా అంతమైపోయింది.

కిన్యాదేశ చిట్టిపొట్టి గవర్నర్ - జనరల్ మేక్మోహన్ విన్న విమానంలో కిన్యానుండి నిష్క్రమించారు.

సర్వసత్తాక స్వతంత్ర రిపబ్లిక్‌గా అవతరించిన కిన్యా బ్రిటిష్ కామన్‌వెల్తులో సభ్యదేశంగా వుండుటకు నిర్ణయించుకొంది.

కిన్యా వంటి దేశంగావున్నవుడు దాని గవర్నర్ జనరల్‌గావున్న మేక్మోహన్ తిరిగి ఒక నెలలో బ్రిటిష్ హైకమిషనర్‌గా ఇక్కడికి రానున్నాడు

